www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 17 డిసెంబర్ 2022 5 తూర్పుగోదావరి

20న ఎంబిఎ, ఎంసిఎ సీట్ల భర్తీకి కౌన్సెలింగ్

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఎంబిఎ, ఎంబిఎ టూరిజం అండ్ హాస్పిటాలిటీ, ఎంసిఎ కోర్సులకు ఈ నెల 20న స్పాట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్ జరుగుతుందని విసి మొక్కా జగన్నాథరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్‌ల్లో స్పాట్ కౌన్సెలింగ్ ద్వారా అడ్మిషన్లు నిర్వహిస్తామని తెలిపారు. సెట్ -2022 ర్యాంకర్లు స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్‌కు అర్హులని తెలిపారు. రెగ్యులర్ సీట్లతో పాటు సెల్ఫ్ సపోర్టు సీట్లను ఈ కౌన్సెలింగ్‌లో భర్తీ చేస్తారని చెప్పారు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు సర్టిఫికెట్‌లు, ఫీజులతో హాజరై డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్‌ను సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 0883-2566011, 7093008477 నెంబర్లను, యూనివర్సిటీ వెబ్ సైట్‌ను సంప్రదించాలన్నారు.

జిల్లాలో శంకర్‌దాదాలు

- నకిలీ సర్టిఫికెట్లతో వైద్యం
- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- ఉదాసీనంగా అధికార యంత్రాంగం
- భయాందోళనలో జిల్లా ప్రజలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో శంకర్‌దాదాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. నకిలీ సర్టిఫికెట్లతో వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ప్రయివేటు, కార్పొరేట్ ఆసుపత్రిలో ఈ నకి'లీలల'తో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పర్యవేక్షణ చేయాల్సి అధికారయంత్రాంగం తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి చేతులు దులిపేసుకుంటున్నారే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

తాజాగా రాష్ట్ర స్థాయి అధికారులు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నిర్వహించిన తనిఖీల్లో డి.రాజశేఖర్ అనే వైద్యుడు అర్హత లేకుండా వైద్యం చేస్తుండటాన్ని గుర్తించారు. రాజశేఖర్ విజయవాడకు చెందిన ఓ వైద్యుని గుర్తింపు కార్డు, నకిలీ సర్టిఫికెట్లతో కొన్నేళ్లుగా ఇక్కడ వైద్య సేవలందిస్తున్నట్లు ఉన్నతాధికారులు గుర్తించి కేసు నమోదు చేశారు. ఈ ఘటన వైద్య రంగంలో కార్పరేట్ ఆసుపత్రుల డొల్లతనాన్ని, అధికారులు నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపింది. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో దానవాయిపేట, ఆర్యాపురం, విఎల్.పురం, ప్రకాష్‌నగర్ తదితర ప్రాంతాల్లో వందలాది ఆసుపత్రులు ఉన్నాయి. సూపర్ స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీల పేరుతో కొన్ని కార్పొరేట్ ఆసుపత్రులు ప్రజల జేబులు గుల్ల చేస్తున్నాయి. అయితే ఆ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి కనీస అర్హతలున్నాయా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

అక్రమార్కులపై చర్యలు తప్పవు

జిల్లాలో ఆస్పత్రుల అనుమతులు, వైద్యుల అర్హతపై తనిఖీలు నిర్వహిస్తున్నాం. ఇప్పటి వరకూ 39 ఆస్పత్రులను తనిఖీ చేశాం. నకిలీ విద్యార్హతతో వైద్యం అందిస్తున్న రాజశేఖర్ అనే వ్యక్తిని గుర్తించి కేసు నమోదు చేశారు. అదే విధంగా అనుమతులు లేకుండా ల్యాబ్‌లు నిర్వహిస్తున్న వారినీ గుర్తించి నోటీసులు జారీ చేస్తున్నాం. ఈ నెల 20 వరకూ తనిఖీలను నిర్వహించనున్నాము. అక్రమార్కులపై తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

- డాక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి

వైద్య రంగంలో కార్పొరేట్ దందా..

వైద్య రంగంలో కార్పొరేట్ దందా రాజ్యమేలుతోంది. జిల్లాలో అధికారుల గణాంకాల ప్రకారం 50 పడకలు పైన కల్గిన మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు 50, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల సుమారు 15 నుంచి 20 ఉన్నాయి. ల్యాబ్స్ సుమారుగా 80 నుంచి 100 ఉంటాయని అంచనా. కార్పొరేట్ సంస్థలకు చెందిన ఆస్పత్రులకు కొదువేలేదు. రాష్ట్ర స్థాయిలో ప్రముఖ ఆస్పత్రులన్నింటికీ జిల్లాలో బ్రాంచీలు ఉన్నాయి. ఎక్కడా లేని విధంగా ఈ ఏడాది దసరాకు పండుగ ఆఫర్లు సైతం ఈ ఆసుత్రులు ప్రకటించాయి. ప్యాకేజీ వైద్యం అందిస్తామని ప్రచారం చేశాయి. దీనిపై ప్రజల నుంచి విమర్శలు రావడం, అధికారుల నుంచి ఒత్తిడి రావడంతో ఆఫర్ల ప్రచారానికి తెరదించారు. కరోనా విజృంభణ కాలంలో నిర్ధారణ పరీక్షలతో మొదలై చికిత్స వరకూ రూ.కోట్లు కొల్లగొట్టారు. వైద్య రంగంలో మాఫియాగా ఏర్పడి కరోనా కంటే ప్రమాదకరంగా ప్రజల రక్తాన్ని పీల్చేశాయి. అనేక కుటుంబాలు కుటుంబ సభ్యులను పోగొట్టుకోవటంతో పాటు ఆర్థికంగా చితికిపోయి ఇప్పటికీ కోలుకునే పరిస్థితి లేదు. కరోనా వైరస్ లేకపోయినా ఇప్పటికీ జ్వరాల పేరుతో ప్రజల జేబులు గుల్ల చేస్తున్నారు. ఆస్పత్రులు అక్రమ వసూళ్లపై అధికారుల వద్ద పూర్తి సమాచారం ఉన్నా చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి.

అధికార యంత్రాంగం ఉదాసీనత

నకిలీ డాక్టర్ రాజశేఖర్ ఉదంతం జిల్లాలోని అధికార యంత్రాంగం ఉదాసీనతను దర్పణం పడుతోంది. కొన్నేళ్లుగా అవగాహన లేకుండా వైద్య సేవలందించిన రాజశేఖర్ కారణంగా అనేక మంది మృత్యువాత పడినట్లు సమాచారం. తాజాగా బాధితులు ఒకొక్కరుగా తమ గోడును వెలిబుచ్చుతున్నారు. నకిలీ వైద్యుని గురించి సాక్షాత్తూ ఓ వైద్యుడు ఫిర్యాదు చేయటంతో అధికార యంత్రాంగంలో చలనం మొదలైంది. విజయవాడకు చెందిన ప్రముఖ వైద్యులు డి.రాజశేఖర్ అనే వ్యక్తి ఈ నెల 3న ఐఎంఎకు ఫిర్యాదు చేశారు. తన పేరు, గుర్తింపు కార్డుతో రాజమండ్రిలో వైద్యం చేస్తున్నారని వివరించారు. దీంతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రభుత్వ సాయం కోరింది. ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసినా జిల్లా అధికారులు వారం రోజుల పాటు కనీస చర్యలు తీసుకోలేదని సమాచారం. ఉమ్మడి జిల్లా కేంద్రమైన కాకినాడ పరిధిలో ఈ వివరాలు ఉన్నాయని తాత్సార్యం చేశారు. దీనిపై సంతృప్తి చెందని ఉన్నతాధికారులు నేరుగా రంగంలోకి దిగారు. జిల్లా కలెక్టరుతో సమావేశమై క్షేత్రస్థాయి పర్యవేక్షణ ప్రారంభించారు. దీంతో వి. రాజశేఖర్ గుర్తింపు లేకుండా వైద్యసేవలు అందిస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేశారు.

గర్భిణులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వైద్యసేవలపై ఆరా తీస్తున్న కలెక్టర్ మాధవీలత

మాతృ మరణాలు సంభవించకుండా వైద్యులు, వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి గర్భిణులు ప్రసవించే వరకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత వైద్యాధికారులకు సూచించారు. శుక్రవారం కాతేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. పిహెచ్‌సి పరిధిలో గర్భిణులకు అందిస్తున్న వైద్య పరీక్షలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆయా పిహెచ్‌సి వైద్య సిబ్బంది వారి ఇంటికే వెళ్లి వైద్య సేవలు అందించాలన్నారు. ఆరోగ్యపరమైన ఒత్తిడికి గురవుతున్న గర్భిణులను ముందుగానే గుర్తించి జాబితాలను సిద్ధం చేయాల న్నారు. అటువంటి వారిని డెలివరీ తేదీకి వారం రోజులు ముందుగానే ఆయా పిహెచ్‌సికి అనుసంధానంగా ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ఆస్పత్రుల్లో చేర్చే విధంగాం ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. వైద్య పరీక్షలు నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన మహిళలతో కలెక్టర్ మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజారోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. క్షేత్రస్థాయిలో వైద్యాధికారులు, సిబ్బంది ఇంటింటికీ వెళ్తూ వైద్య పరమైన సూచనలు అందిజేస్తున్నారన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో గర్భిణులకు ఆరోగ్యపంమైన ఇబ్బందులు ఎదురైతే వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో గల కాల్ సెంటర్ నెంబరు 7780702687కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజీవ్, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో 'నన్నయ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

స్థానిక నన్నయ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్‌కు ఎంపికయ్యారు. వీరిని శుక్రవారం పాఠశాలలో జరిగిన అసెంబ్లీలో అభినం దించారు. అండర్-17 బాలికల కబడ్డీలో పివివిఎస్.దుర్గ, కుసుమ కుమారి, వై.కీర్తి అండర్-17 బాయ్స్ విభాగంలో గౌరీశంకర్, అండర్-14 గర్ల్స్ విభాగంలో ఓ.వాచల్య, అండర్-14 బాయ్స్ విభాగంలో బి.రామచరణ్, బాస్కెట్ బాల్ అండర్-14 బాలికల విభాగంలో వై.హేమలత, కిక్ బాక్సింగ్ అండర్-14 బాలికల విభాగంలో పి.సుశ్రీషా ఎంపికయ్యారని తెలిపారు. వీరంతో అంతర్ జిల్లా(స్టేట్) చాంపియన్ షిప్ పోటీల్లో జిల్లా తరుపున ప్రాతినిథ్యం వహిస్తారని పీడీ ఎవిడి.ప్రసాద్ తెలిపారు. విజేతలను అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్‌కుమార్ అభినందించారు.

లింగ నిర్ధారణ నేరం

రాజానగరం, గోకవరం : గర్భస్థ లింగ నిర్ధారణ నేరమని న్యాయవాది వి.సుజాత అన్నారు. రాజానగరంలో మండల ప్రజాపరిషత్‌లో గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సుజాత మాట్లాడారు. ఈ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు వాసంశెట్టి పెద్దవెంకన్న, ఎంపిడిఒ బి.రామారావు ఎంపిటిసిలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గోకవరం మండలం వీరలంకపల్లిలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ మంజుల రాణివేణి ఆధ్వర్యంలో బాలికలకు సేవ్ ది గర్ల్ పిసిపిఎన్ యాక్ట్‌పై అవగాహన కల్పించారు. ఎంపిహెచ్‌ఇఒ వైఎస్.రాయుడు మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమన్నారు. దీనిపై ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి రమ్యశ్రీ, అశోక్ వర్ధన్, పవన్, సూర్యకాంతం, పవన్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

గోపాలపురం : క్రీస్తు మార్గం అనుసరణీయమని ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. ఉప్పరగూడెంలోని సెయింట్ ఫాల్స్ లూథరన్ పేరిష్ చర్చ్‌లో గోపాలపురం మండల పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ హాజరై మాట్లాడారు. క్రీస్తు చూపిన మార్గాన్ని ప్రజలకు బోధించి వారిని సన్మార్గంలో నడిపించేందుకు సేవకులు పనిచేయాలన్నారు. ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దైవత్వంలో ప్రేమను చాటడం ఏసుక్రీస్తుకే చెల్లిందన్నారు. గోపాలపురం సొసైటీ చైర్మన్ కూసం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ ప్రపంచ పండుగ అన్నారు. అనంతరం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు చేతుల మీదుగా సేవకులకు బ్యాగులు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, ముల్లంగి శ్యాంసుందర్‌రెడ్డి, వింత అమరప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు హౌసింగ్ డే

పెరవలి : మండలంలోని అజ్జరం, వెంకట్రాయపురంలోని జగనన్న లేఔట్లలోశనివారం హౌసింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎంపిడిఒ సింగంశెట్టి రమేష్ తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు అజ్జరం, మధ్యాహ్నం 12 గంటలకు వెంకట్రాయపురం లే -అవుట్ల వద్ద ఈ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాలకు అధికారులు, లబ్ధిదారుల సకాలంలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం

ప్రజాశక్తి-చాగల్లు

సమావేశంలో మాట్లాడుతున్న సుందర్‌బాబు

మూడేళ్లుగా కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.సుందర్‌బాబు అన్నారు. సిఐటియు మండల నాలుగో మహాసభ శుక్రవారం ఎస్‌కె.ఆదామ్, కెకె.దుర్గారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుందర్‌బాబు మాట్లాడారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తాననే హామీ అటకెక్కిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి నిధులు కార్మికులకు ఖర్చు చేస్తానని చెప్పిన మాట నీటిమూటగానే మిగిలిందన్నారు. స్కీమ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాల హామీని ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎస్‌కె.ఆదామ్, ప్రధాన కార్యదర్శిగా కెకె.దుర్గారావు, కోశాధికారిగా టి.తాతారావు, ఉపాధ్యక్షులుగా మేక రత్నం, పి.విజయకుమారి, జి.వెంకటలక్ష్మి, టి.కొండయ్య, టి.వెంకటలక్ష్మి జె.రామకృష్ణ, సహాయ కార్యదర్శులుగా బి.రమేష్, టి.బాలసుబ్రహ్మణ్యం, వి.వెంకటేశ్వర్లు, కె.శ్రీను, ఎం.నారాయణ, శశికళతో పాటూ 23 మందితో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఎన్నికను సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.పోచమ్మ పర్యవేక్షించారు.

కూలి రేట్ల కోసం హమాలీల సమ్మె

ప్రజాశక్తి - చాగల్లు

కూలి రేట్లు పెంచాలంటూ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు ఎపిబిసిఎల్ ఆధ్వర్యంలో మండలంలోని ఐఎంఎఫ్ఎల్ డిపోలని హమాలీలు శుక్రవారం రెండోరోజూ సమ్మె చేశారు. యూనియన్ ఉపాధ్యక్షులు దొంగ నారాయణమూర్తి అధ్యక్షతన ఈ సమ్మె జరిగింది. సమ్మెకు మద్దతుగా సిఐటియు మండల నాయకులు ఎస్‌కె.ఆదం, కె.దుర్గారావు, జిల్లా నాయకులు పోసమ్మ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గతేడాది నవంబర్ 1 నుంచి కొత్త కులి రెట్లు అమలు చేయాల్సి ఉందన్నారు. కాని నేటికీ అమలు చేయట్లేదన్నారు. నాత్యావసరాల ధరలు, విద్య, వైద్యం కూడా పేదలకు అందుబాటులో లేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో కూలి రేట్లు రూ.7 నుంచి రూ.10కి పెంచాలన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో పలుమార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం, యాజమాన్యం స్పందించట్లేదన్నారు. దీంతో కార్మికులు సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. నేడు యూనియన్ నాయకులతో చర్చలు జరుగుతున్నాయని, కార్మికులకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. లేకుంటే సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు, బి.రమేష్, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం

బిక్కవోలు : మండలంలోని పందలపాక గ్రామంలో గురువారం అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు నిరసన తెలిపారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జగన్ అధికారంలోకొచ్చిన ఈ మూడున్నర ఏళ్లలో విగ్రహాలు ధ్వంసం చేయడం పరిపాటిగా మారిందన్నారు. వెంటనే అంబేద్కర్ విగ్రహం ధ్వంసం నిందితులను పట్టుకుని శిక్షించాలన్నారు.

వెలగదుర్రులో ఫ్యామిలీ ఫిజీషియన్

ఉండ్రాజవరం : వెలగదుర్రులో శుక్రవారం నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాంలో ఉండ్రాజవరం పిహెచ్‌సి వైద్యాధికారి ప్రసాద్, 104 వాహన వైద్యులు వెంకటేశ్వర్లు 55 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఎంఎల్‌హెచ్‌పి ఎల్.కనకదుర్గ, ఎఎన్ఎం బి.కుమారి, హెల్త్ అసిస్టెంట్ వి.చిరంజీవి, సూపర్‌వైజర్ కె.నాగమణి, ఆశాలు పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపుపై ర్యాలీ

నిడదవోలు : విద్యుత్ వృథా కాకుండా కాపాడుదాం అనే నినాదంతో నిడదవోలు విద్యుత్ శాఖ ఉద్యోగులు పట్టణంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం నుంచి గణేష్ చౌక్ వరకు ఈ ర్యాలీ సాగింది. విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వీర భద్రరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పివిబి.శ్రీధర్, అచ్యుతాచారి, పి.రవిశంకర్, ఎం.నిరంజన్‌బాబు, ఎస్.త్రిమూర్తులు, బివిఆర్.మూర్తి, అసిస్టెంట్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు మల్లవరం విద్యార్థులు

చాగల్లు : మండలంలోని మల్లవరం జడ్‌పిహెచ్ స్కూల్ విద్యార్థులు వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం ఎ.చంద్రశేఖర్ తెలిపారు. ఈనెల 14న జంగారెడ్డిగూడెం ఉన్నత పాఠశాలలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్కూల్ గేమ్స్‌లో వాలీబాల్ అండర్-14, అండర్-17 విభాగాల్లో అత్యంత ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. అండర్-14 విభాగంలో జె.శిరీష, కె.మోనికహేమంత్, అండర్-17 విభాగంలో జె.మోనిక, ఎం.దీక్షిత సునయన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు కోడి రామ్‌కుమార్, విద్యార్థులను పిఎంసి చైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

నరసింహం మృతికి పలువురి సంతాపం

ప్రజాశక్తి-పెరవలి

ప్రముఖ అంబెద్కర్ వాది, రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర నాయకులు బుద్ధిస్ట్ బావన నరసింహం మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఈ నెల 15న కానూరు గ్రామంలోని స్వగహంలో ఆయన తుదిశ్వాస విడిచారు. విద్యార్థి దశలో అంబెద్కర్ ఉద్యమాల పట్ల ప్రభావితుడయ్యాడు. ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తి స్థాయి నాయకునిగా రిపబ్లికన్ పార్టీలో కొనసాగారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర నాయకునిగా పనిచేశారు. ఆర్‌పిఐ తరుపున పెనుగొండ నియోజకవర్గం నుంచి మూడుసార్లు పోటీ చేశారు. కాంగ్రెస్, టిడిపిలు ఆహ్వానించినా తిరస్కరించి తుది వరకూ ఆర్‌పిఐలోనే కొనసాగారు. శుక్రవారం ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భావన మధుపూర్ణచంద్, బిఎస్‌పి నిడదవోలు కన్వీనర్ వెన్నపు సుధాకర్, ఆర్‌పిఐ నాయకులు నుకపెయ్యి వెంకటేశ్వరరావు, బిఎస్‌పి రాష్ట్ర కో-ఆర్డినేటర్ గుమ్మపు చిత్రాసేన్, ఎస్‌సి, ఎస్‌టి రాష్ట్ర ఉద్యోగుల సంఘం నాయకులు కొండే నాగేశ్వరరావు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. బౌద్ధ మతానుసారంగా ఉండ్రాజవరం బౌద్ధ దమ్మ పీఠం అధిపతి బంతిజీ అనాలయో చేతులు మీదుగా అంత్యక్రియలు నిర్వహించారు.

కానిస్టేబుల్ నియామకాల్లో వయోపరిమితి పెంచాలి

ప్రజాశక్తి- గోకవరం

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసి ఎస్‌ఐ, కానిస్టేబుల్ నియామకాల్లో వయోపరిమితిని 33 ఏళ్ల వరకూ పెంచాలని జడ్‌పిటిసి మాజీ సభ్యులు పాలూరి బోసుబాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలు లేక ఇప్పటికే చాలా మంది నిరుద్యోగులు వయోపరిమితిని దాటేశారన్నారు. ఐదేళ్లుగా ఎస్‌ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేయకపోవడంతో వచ్చిన అవకాశాన్ని కోల్పోతున్నామని వారు ఆందోళన చెందుతున్నారన్నారు. కనీసం ఇచ్చిన వయోపరిమితిపై ఒకటి రెండు సంవత్సరాలు సడలింపు ఇస్తే నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం స్పందించాలని కోరారు.

శెట్టిబలిజ సభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - పెరవలి

రాజమహేంద్రరం మున్సిపల్ స్టేడియంలో ఆదివారం రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే శెట్టిబలిజ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని శెట్టిబలిజ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జక్కంశెట్టి రాజేంద్రప్రసాద్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు మండలం నుంచి భారీగా సభకు హాజరవ్వాలన్నారు.

తల్లిదండ్రుల చెంతకు చిన్నారి

ప్రజాశక్తి - గోపాలపురం

ఇంటి నుంచి అదృశ్యమైన చిన్నారి తల్లిదండ్రుల చెంతకు చేరింది. గోపాలపురం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో సిఐ అనసూరిత శ్రీనివాసరావు ఈ వివరాలను వెల్లడించారు. చెరుకుమిల్లికి చెందిన ఇళ్ల బాలాజీ, లక్ష్మి భార్యాభర్తలు. వారికి కుమార్తె స్వాతి(7) ఉంది. స్వాతి అదే గ్రామంలో ఒకటో తరగతి చదువుతోంది. గురువారం ఉదయం 9 గంటలకు పాఠశాలకు వెళ్లి మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి వచ్చింది. అనంతరం మళ్లీ ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ఎంతకీ రాకపోవడంతో తల్లిదండ్రులు చుట్టుపక్కల గాలించారు. దీంతో శుక్రవారం వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే సిఐ ఆధ్వర్యంలో పోలీసులు గాలింపు చేపట్టారు. శుక్రవారం సాయంత్రం అశ్వరావుపేట బస్సులో ఉండగా కండక్టర్ గుర్తించి బాలికను కొయ్యలగూడెం పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాడు. వెంటనే బాలికను తీసుకొచ్చి గోపాలపురం పోలీస్‌స్టేషన్‌లో పాపను తల్లిదండ్రులకు అప్పగించారు. పాప మానసిక స్థితి సరిగా ఉండకపోవడంతో గతంలోనూ రెండు సార్లు ఇంటి నుండి వెళ్లిపోయినట్లు తెలిపారు. పాప తప్పిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేశారు. పాపను బాలల సంరక్షణ కేంద్రంలో చేర్పించాలని వారికి సూచిచారు. ఈ సమావేవంలో హెచ్‌సి సత్యానందం , సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ విధానాలతో ప్రజలు సతమతం

ప్రజాశక్తి - గోపాలపురం

రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు సతమతమవుతున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటాయపాలెం, చెరుకుమిల్లిలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రొంగల సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు మద్దిపాటి వెంకట నరసింహామూర్తి, కాండ్రేగుల మోహన్‌చౌదరి, చెరుకూరి ముత్యాలరావు, వెంకటరమణ, మద్దిపాటి సత్యనారాయణ, వీరమల్ల సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఎన్‌టిఆర్ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - పెరవలి



టిడిపిలోకి చేరినవారితో బూరుగుపల్లి శేషారావు తదితరులు

ఎన్‌టిఆర్ సేవలు మరువలేనివని టిడిపి నిడదవోలు నియోజకవర్గం ఇన్‌ఛార్జి బూరుగుపల్లి శేషారావు అన్నారు. ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా పెరవలిలో రామారావు విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నందమూరి తారకరామారావు గొప్ప నటుడు అన్నారు. పేదల సమస్యలు తీర్చడానికి ఎనలేని కృషి చేశారన్నారు. తెలుగు వారికి ప్రత్యేక గౌరవాన్ని తీసుకొచ్చిన మహానేత అన్నారు. దేశంలోని మొదటిసారిగా ఒక రూపాయికి కిలో బియ్యం, పింఛను సదుపాయం, ఆస్తిలో సగం వాటా, ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు శాశ్వత గృహాలు వంటి పథకాలు తీసుకొచ్చిన నేత అన్నారు. రైతాంగానికి 9 గంటల విద్యుత్ డెల్టా ప్రాంతానికి రెండు పంటలకు పుష్కలంగా నీరు అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలు హక్కు కల్పించి పరిపాల సౌలభ్యం కోసం కొత్త పథకాలకు నాంది పలికిన వ్యక్తి అన్నారు ఈ సందర్భంగా 58 మంది టిడిపిలో చేరారు. అనంరం టిడిపి కార్యాలయం వద్ద అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అతికాల వెంకటరామకృష్ణమ్మ, నీటి సంఘం మాజీ అధ్యక్షులు బి.శ్రీనివాస్, డిసిఎం మాజీ చైర్మన్ రవివర్మ, టిడిపి రాజమండ్రి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రామాంజనేయులు, ఎంపిటిసి సభ్యులు రాపాక ప్రమీల, నాయకులు సత్తిరాజు, మురళీకష్ణ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ హాల్లో లబ్ధిదారుల అవస్థలు

గృహనిర్మాణ సదస్సులో గందరగోళం

ప్రజాశక్తి-సామర్లకోట

స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో శుక్రవారం నిర్వహించిన జగనన్న గృహ నిర్మాణ సదస్సు గందరగోళంగా మారింది. ఏర్పాట్ల విషయంలో అధికారులు విఫలమవడంతో లబ్ధిదారులు అయోమయానికి గురయ్యారు. మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న స్థలాల లబ్ధిదారులను వందల సంఖ్యలో ఈ అవగాహన కార్యక్రమానికి మున్సిపల్ అధికారుల ఆహ్వానించారు. కేవలం 50 మంది మాత్రమే కూర్చోగలిగే సామర్థ్యం ఉన్న హాల్లో వందలాది మంది లబ్ధిదారులు వచ్చారు. కూర్చునేందుకు స్థలాలు లేకపోవడంతో పోడియం స్థలం, హాలంతా లబ్ధిదారులతో కిటకటలాడింది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఉన్నతాధికారులు, ఎఇ ఎం.వెంకటేశ్వర్లు, మున్సిపల్ అధికారులు, వందల సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

గెలుపోటములను సమానంగా చూడాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, ఆటల ద్వారా స్నేహ సంబంధాలను పెంపొందించుకోవాలని వైయస్సార్ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ఇ.త్రిమూర్తి అన్నారు. రంగరాయ వైద్య కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న పీజీ వైద్యుల క్రికెట్ పోటీలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగరాయ వైద్య కళాశాలలో తొలిసారి పీజీ వైద్య విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పీడీ స్పర్జన్ రాజు మాట్లాడుతూ శుక్రవారం క్వార్టర్ ఫైనల్స్ పూర్తికానున్నాయని,'నివారం ఉదయం సెమీఫైనల్స్, మధ్యాహ్నం ఫైనల్స్ జరుగుతాయని తెలిపారు.

చైర్మన్‌ను కలిసిన ఎఎస్‌పి, అధికారులు

ఎస్‌హెచ్‌ఆర్‌సి చైర్మన్‌ను కలిసి ఎఎస్‌పి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ కు వచ్చిన ఎస్‌హెచ్‌ఆర్‌సి చైర్మన్ జస్టిస్ మాంధాత సీతారామ్మూర్తిని కాకినాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద జిల్లా ఎఎస్‌పి పి.శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట డిఎస్‌పి పి.మురళీకృష్ణారెడ్డి, సిఐ వి.కృష్ణ, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన పాఠశాలల స్పోర్ట్స్ మీట్

ప్రజాశక్తి- పెద్దాపురం

స్థానిక లూథరన్ హైస్కూల్లో రెండు రోజులపాటు నిర్వహించిన పట్టణ పాఠశాలల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం సాయంత్రం ముగిశాయని హైస్కూల్ హెచ్‌ఎం ఎన్.ఫిలిప్ రాజు, కరస్పాండెంట్ జి.నళిని తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పలు విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు ఈనెల 17న హై స్కూల్‌లో జరిగే సభలో బహుమతి ప్రదానం చేస్తామన్నారు.

వార్డుల్లో వసతుల కల్పనకు చర్యలు

ప్రజాశక్తి -మండపేట

పట్టణంలో 30 వార్డుల్లో వసతులు కల్పన కోసం చర్యలు చేపట్టామని చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు.స్థానిక 11వ వార్డులో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 లక్షలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆవార్డు కౌన్సిలర్ కొవ్వాడ బేబీ అప్పన్నబాబులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం వార్డులో పర్యటిం చారు. వార్డు ప్రజల అభ్యర్థన మేరకు అత్యవసరమైన డ్రైన్లు, రోడ్లకు అంచనాలు తయారు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈమె వెంట కో ఆప్షన్ సభ్యురాలు జంగం శాంత కుమారి, యరమాటి వెంకన్నబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి పనులుపరిశీలిస్తున్న చైర్‌పర్సన్ రాణి

జెసి ఇలక్కియ తో శిలాఫలకాని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కత్తికా శుక్లా

ఆర్‌డిఓ కార్యాలయాన్ని ప్రారంభించిన కలెక్టర్

ప్రజాశక్తి-కాకినాడ

ఆధునికీకరించిన కాకినాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, జెసి ఎస్.ఇలాక్కియ, ఆర్‌డిఒ బివి.రమణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధునిక సదుపాయాలతో కూడిన సమావేశ మందిరాన్ని, వీడియో కాన్ఫరెన్స్ గది, వెయిటింగ్ రూమ్ ఇతర గదులను కలెక్టర్, జెసిరిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆధునికీకరణకు సంబంధించిన శిలాఫలకాన్ని కలెక్టర్ ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి వరహాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో ప్రజల అష్టకష్టాలు

ప్రజాశక్తి-కాకినాడ

వైసిపి ప్రభుత్వ పాలన ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు శాపంగా మారిందని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు విమర్శించారు. స్థానిక 31వ డివిజన్‌లో ఇదేం ఖర్మ- మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ప్రజలతో మాట్లాడి జగన్ చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లెపూడి వీరు, తుమ్మల రమేష్, బంగారు సూర్యావతి, బంగారు సత్యనారాయణ, భూపతి అప్పారావు, పందిరి చంద్రశేఖర్, వీరవిల్లి సత్తిబాబు, సూరిబాబు, శివ, రాజు, బంగారు పవన్, వీరబాబు, పంతాడి రాజు, గుజ్జు బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189

మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

కేంద్రీకృత కిచెన్ సెంటర్ పరిశీలన

ప్రజాశక్తి-అన్నవరం(తొండంగి)

కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా శుక్రవారం పెరుమాళ్లపురంలోని హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ట్రస్ట్‌తో కలిసి రూ.12 కోట్ల వ్యయంతో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ మోడ్రన్ కిచెన్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ కేంద్రీకత వంటగది ద్వారా తొండంగి, యు.కొత్తపల్లి మండలాల్లోని 38 గ్రామాల్లో ఉన్న 41 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 6,000 మంది పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తున్నారు. అరబిందో ఫౌండేషన్, హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలను కలెక్టర్ ప్రశంసించారు.

ధాన్యాన్ని పరిశీలిస్తున్న వల్లు రాజబాబు

ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-కాజులూరు

యుద్ధ ప్రాతిపదికన ధన్యాం కొనుగోలు చేయాలని కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం పల్లిపాలెం, కోలంక, కుయ్యేరు గ్రామాల్లో ధాన్యం కొనుగోలుపై రైతులను ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ అనేక ఇబ్బందులు పడి ధాన్యం పండించినా ప్రభుత్వ నిబంధనలతో కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ధాన్యం ఎగుమతి చేసినప్పటికీ ట్రాక్టర్లు రెండు మూడు రోజులు కళ్లా వద్దే ఉండిపోవడంతో రైతులు అనేక ఇక్కట్లకు గురవుతున్నారన్నారు. ధాన్యం ఎగుమతులు లేకపోవడంతో రైతులు కాపలా ఉండాల్స వస్తోందన్నారు. దీనికి తోడు తుపానుల హెచ్చరికలతో కౌలు రైతులకు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు.

జెఎన్‌టియుకె జట్టులో ఆదిత్య విద్యార్థులు

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీకి చెందిన అంకిత్ కశ్యప్, పి.లీఖవ వరప్రసాద్ జెఎన్టియుకె ఇంటర్ యూనివర్సిటీ ఫుట్‌బాల్ టీముకు ఎంపికయ్యారు. పలు పోటీల్లో పాల్గొనేందుకు వెళ్లిన వీరిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డోలాస్ సంజయ్, డీన్ డాక్టర్ ఎ.రామకృష్ణ, వివిధ విభాగాధిపతులు అభినందిచారు.

వ్యవసాయాధికారిగా సత్య

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండల వ్యవసాయాధికారిగా శుక్రవారం ఇమ్మిడిశెట్టి సత్య మళ్లీ బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది ఏప్రిల్ 20న మెటర్నిటీ సెలవుపై సత్య వెళ్లారు. అప్పటి నుంచి పి.పవిత్ర ఇన్‌ఛార్జి ఎఒగా వ్యవహరిస్తున్నారు. సెలవు అనంతరం శుక్రవారం సత్య బాధ్యతలు చేపట్టారు.

పోటీలకు ఎంపికైన విద్యార్థులు

జూడో పోటీలకు కుయ్యేరు విద్యార్థులు

ప్రజాశక్తి-కాజులూరు

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు సుశీలమణి తెలిపారు. శుక్రవారం కుయ్యేరు జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కాకినాడలో నిర్వహించిన అండర్ 17 విభాగంలో కె.జనార్థన్, ఆర్.సాయి తేజ, 14 ఏళ్ల విభాగంలో ఎం.కార్తీక్, వి.లీలామనోహర్ ఎంపికయ్యారని ఆమె తెలిపారు. త్వరలో అనంతపురం జిల్లాలో జరిగే జూడో రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. విద్యార్థుల ఎంపికకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు సువర్చలాదేవిని హెచ్‌ఎం సుశీలమణిని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న రాజబాబు

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక గౌరీ కోనేరు కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణులు, బాలింతలకు అవార్డు కౌన్సిలర్ కట్టా రాజబాబు ఆధ్వర్యంలో పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్ ఎస్.మంగ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాజబాబు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సూక్ష్మ స్వర్ణ విగ్రహం తయారీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పట్టణానికి చెందిన సూక్ష్మ కళాఖండాల రూపశిల్పి తాళాబత్తుల సాయి కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి సూక్ష్మ బంగారు విగ్రహాన్ని రూపొందించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 1.5 గ్రాముల బరువు గల బంగారంతో ఈ సూక్ష్మ విగ్రహాన్ని రూపొందించానన్నారు. ఈ విగ్రహం తయారీకి తనకు ఒక రోజులో గంట చొప్పున 22 రోజులపాటు సమయం పట్టిందన్నారు.

కేక్ కట్ చేయిస్తున్న అభిమానులు

ఘనంగా కన్నబాబు పుట్టినరోజు

ప్రజాశక్తి-కరప

మాజీ మంత్రి, కాకినాడ రూరల్ ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు పుట్టినరోజు వేడుకలు విజయవాడలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పార్టీ నాయకులు సర్పంచులు విజయవాడలో ఉన్న కన్నబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తండ్రి కురసాల సత్యనారాయణ, తమ్ముడు సినీ డైరెక్టర్ కురసాల కళ్యాణ్‌తో కలసి వారు కేక్‌ను కన్నబాబుతో కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి యాళ్ల సుబ్బారావు, పెంకే సత్తిబాబు, వాసంశెట్టి శ్రీనుబాబు, నక్కా సత్తిబాబు, వి.సీతారామరాఘవ, భాస్కర్ పాల్గొన్నారు.

ప్రదర్శనను తిలకిస్తున్న సభ్యులు

క్లీన్ సిటీపై ఫొటో ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ నుంచి ప్రారంభమైన క్లీన్ సిటీ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం అన్ని వార్డుల్లో సచివాలయాల వద్ద క్లీన్ సిటీపై ప్రజలకు అవగాహన పెంచేందుకు ఫోటో, వీడియో ఎగ్జిబిషన్‌లు నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్లను మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, ఆయా వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, సానిటరీ ఇన్స్పెక్టర్ దావీదు రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎగ్జిబిషన్లను శానిటరీ సెక్రటరీలు పర్యవేక్షించారు. ఈ ఎగ్జిబిషన్ల ద్వారా ప్రజలకు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, క్లీన్ సిటీ, పరిసరాల పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణ, తడి - పొడి చెత్త సేకరణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్ అందజేత

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆదిమూలం వెంకటరమణ తన భర్త జ్ఞాపకార్థం అంగన్‌వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ అందించారు. తొలుత పలువురికి అన్నదానం చేశారు. ఆమె వెంట కుమారుడు ఆదిమూలపు గంగాధర్ ఉన్నారు.

నేరాలు ఘోరాలు

లారీ ఢీకొని యువతి మృతి

ప్రజాశక్తి -రావులపాలెం

రావులపాలెం జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం లారీ ఢీకొన్న ఘటనలో ఒక యువతి అక్కడికక్కడే మృతి చెందగా మరొక మహిళ గాయపడింది. రావులపాలెం ఎస్ఐ రమణ తెలిపిన వివరాలివి.. ఆత్రేయపురం మండలం పేరవరానికి చెందిన కట్టుంగ కాశీ, ఎల్లే రత్నమాల, ఎల్లే సుధారాణి రాజమహేంద్రవరం నుంచి అమలాపురం బైక్ పై వెళుతున్నారు. రావులపాలెం జాతీయ రహదారి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో వెనుక నుంచి వస్తున్న లారీ వీరిని ఢీకొంది. ఈ ఘటనలో రత్నమాల అక్కడికక్కడే మృతి చెందగా, సుధారాణి తీవ్రంగా గాయపడింది. ఆమెను చికిత్స నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT JUDGE : KAKINADA
FINAL DECREE PETITION NO.12/2020
in O.S.NO. 301/2018

Between:
Smt. B.Satyanarayanamma and others ...Petitioners
AND
Boorlu Satyanarayana ...Respondent

Notice to Respondent:
Boorlu Satyanarayana, S/o. Late B.Surya Rao, aged 48 Years, Private Service, R/o. D.No. 20-2-1, Mohiuddin Street, Behind Main Road, Super Bazar, Kakinada.

In the above matter the respondent failed to recieved the notice send by the Hon'ble VI Addl. District Judge, Kakinada several times. Hence the Hon'ble VI Addl. District Judge, kakinada directed the Petitioners to issued this paper publication and directing the **Respondent to appear before the Hon'ble VI Addl. District Judge, Kakinada on 28-12-2022 at 10:30 A.M.** in person or by engaging an Advocate on his behalf and peruse the case. Otherwise the Respondent will be called absent and orders will be passed against the Respondent.

H.VISWANATH
Advocate for Petitioners
Kakinada, Kakinada.
15-12-22. Cell: 98663 02686

ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి అర్బన్, రాజేంద్రనగర్, డో.నెం. 51 కాపురస్తులు **కొత్త సత్యనారాయణ గారి కుమారుడు కొత్త నాగ సుబ్రహ్మణ్యేశ్వర్** గారు రాజమండ్రి అర్బన్‌లో ఎ.వి.అప్పారావు రోడ్ కాపురస్తులు మారిశెట్టి చిన్న వీరన్న గారి కుమారుడు మారిశెట్టి వెంకటరావు గారి వద్ద నుండి ఆస్తి కొనుగోలు చేయుట నిమిత్తం అగ్రిమెంటు చేసుకొనుటకు నిర్ణయించుకున్నారు. సదరు షెడ్యూలు ఆస్తి ది. 03-2-1994న క్రియ దస్తావేజు **డాక్యుమెంట్ నెం. 782/1994** ద్వారా రాజమండ్రి సబ్ రిజిస్ట్రార్‌లో రిజిష్టీ అయి వున్న బుర్రి సత్యనారాయణ మరియు వెంకటేశ్వరరావు గార్ల GPA Holder నుండి కొనుగోలు చేసి గాన ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరుచుకున్నాము. కావున ఈ క్రింది షెడ్యూలు ఆస్తులపై ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు లేదా ఎటువంటి ఆర్థికపరమైన లావాదేవీలు ఉన్న యెడల 7 దినములలోపు తెలియపరచగలరు.

షెడ్యూలు ఆస్తి

తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి సబ్ రిజిస్ట్రార్‌లో చేర్చి రాజమండ్రి రూరల్ గాంధీ ప్రకాశంనగర్ పంచాయితీ చెంది ప్రస్తుతం రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఆదెపల్లి కాలనీ డో.నెం. 54-7-7 సమీపం ఆర్.ఎస్. నెం. 248రు పూరా 8.88 ట్లు భూమి శిలానగర్ అను పేరుతో లే-అవుట్ చేయించి ప్లాను దాఖలా ప్లాట్ నెం. 4 ప్లాటు స్థలంలో తూర్పు దిశ చ॥గ॥ 169 స్థలం ముందు హద్దులు. **తూర్పు:** రోడ్ అ. 58లు. **పడమర:** జిగివాడి సత్యనారాయణ గారి వగైరాలు యింటి స్థలం - 58లు. **ఉత్తరం:** జైలు పుంత - అ. 26.3లు. **దక్షిణం:** మీ తాలూకా యింటి స్థలం - 26.3లు.

కొత్త నాగ సుబ్రహ్మణ్యేశ్వర్
రాజమండ్రి రాజమండ్రి
15-12-2022 సెల్:9000304500

కాలేరు సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఏ వేగుళ్ల

హామీల అమల్లో వైసిపి ప్రభుత్వం విఫలం

చల్లపల్లిలో 'ఇదేం ఖర్మ' కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

ప్రజలకి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు విమర్శించారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి పట్టించుకోకపోవడం ప్రభుత్వ తీరుకు నిదర్శనమన్నారు. ఈ ప్రభుత్వ తీరు ఎలా ఉందో యువత అర్థం చేసుకోవాలన్నారు. శుక్రవారం కాలేరులో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు ముత్యాల వీర వెంకట సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయన ఇంటింటా తిరిగి ప్రజల సమస్యను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న విదానాలను వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాయం కావేరి శేఖర్ బాబు, టిడిపి నాయకులు పుచ్చల శ్రీనివాస్ చంద్రు రామకష్ణ చౌదరి, కోరా అచ్యుత రామారావు , ముత్తాల మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ఉప్పలగుప్తం రాష్ట్రాన్ని పాలించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అమలాపురం నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్, మాజీ ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు విమర్శించారు.చల్లపల్లిలో శుక్రవారం టిడిపి గ్రామ కమిటి అధ్యక్షుడు నిమ్మకాయల చెల్లయ్య నాయుడు అధ్యక్షతన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. మాజీ ఎంఎల్‌ఎ చిల్లా జగదీశ్వరి, టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు అరిగెల నానాజీ, కొల్లు శ్యాంసుందర్, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, దెందుకూరి సత్తిబాబురాజు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల వైద్యశిబిరాల నిర్వహణ

మండపేటలో కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలు చోట్ల శుక్రవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

180 మందికి కంటి వైద్య పరీక్షలు

మండపేట పట్టణంలో 15వ వార్డులో మయూరి వద్ధాశ్రమంలో ఆవార్డు కౌన్సిలర్ గ్రంథి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎల్.వి ప్రసాద్ ఐ ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరంలో 180 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గ రాణి శుక్రవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఉచితంగా కంటి వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు చేసినవారిలో 52 మందికి కంటి శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారు. ఉచిత బస్సు సౌకర్యంతో అవసరమైన వారికి శస్త్ర చికిత్స చేయిస్తారన్నారు. కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు తోట పథ్వి రాజ్, కోప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు, ఇనపకోళ్ల సత్య నారాయణ, సత్యవేణి, సీతిని సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అంగర పిహెచ్‌సి పరిధిలో

కపిలేశ్వరపురం అంగర పి హెచ్ సి పి హెచ్ సి పరిధిలోని కపిలేశ్వరపురంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో బాగంగా 104 వైద్యులు బి ఉదయ్ కుమార్ సిబ్బందితో వివిధ వ్యాధులకు సంబంధించి 133 మందికి వైద్య సేవలు పరీక్షలు చేశారు. డాక్టర్ అనూజ ప్రియాంక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాఖ శ్రీనివాస్, గ్రామ వైసీపీ నాయకులు కట్ట మురళీకష్ణ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెలా నిర్ణయించిన రోజుల్లో ఎఫ్‌పిసి ఉదయం నుంచి మధ్యహ్నం వరకు గర్భిణులు, పిల్లలు, వద్ధులను పరీక్షించి అవసరమైన అందుబాటులో ఉన్న పరీక్షలు నిర్వహించి మందుల ను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన గర్భిణులు, వృద్ధులు, బాలింతలకు కార్యక్రమం ప్రాముఖ్యతను హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు వివరించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పి.సురేష్, హెచ్‌వి టి.మేరీమణి, ఎంఎల్‌హెచ్‌పి పి.దివ్యశ్రీ, హెల్త్ అసిస్టెంట్లు టి.రామకృష్ణారావు, వి.వెంకటేశ్వర్లు, ఎఎన్‌ఎంలు పి.శిరోమణి, పి.ఝాన్సీబాయ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నోటీసు
మహారాజశ్రీ నందిగామ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
HMOP No.143/2022
బిట్వీన్ పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్
తీర్థాల ...పిటీషనర్
మరియు
వాడపల్లి దుర్గా ధరణి @ తీర్థాల దుర్గా ధరణి
...రెస్పాండెంటు

To,
వాడపల్లి దుర్గా ధరణి @ తీర్థాల దుర్గా ధరణి
తండ్రి. లేటు పవన్ కుమార్, R/o. D.No.5-12-2, శివాలయం బజారు, కొవ్వూరు గ్రామం & మండలం, తూర్పు గోదావరి జిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో మీరు రెస్పాండెంట్ వారు అయి ఉన్నారు. మీ హాజరు నిమిత్తం వాయిదా ది.23-12-2022. వాయిదా అయి ఉన్నది. కావున ఆ రోజున మీరు గాని, మీ తరుపున లాయరు గాని పై కోర్టువారి ఎదుట ఉదయం గం॥10-30ని॥లకు హాజరు కావలసి ఉన్నది లేని పక్షంలో మీకు వ్యతిరేకంగా తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:23-12-2022

బెజవాడ నారపరెడ్డి,
న్యాయవాది,
జగ్గయ్యపేట టౌన్ అండ్ మండలం.
ఎన్.టి.ఆర్ జిల్లా.

'అభివృద్ధి చూసి ఓర్వలేకే విమర్శలు'

ప్రజాశక్తి - ఆలమూరు

వైసిపి పాలనలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేకే టిడిపి నాయకులు విమర్శలు చేస్తున్నారని మండల వైసిపి కన్వీనర్ తమ్మన శ్రీనివాసు అన్నారు. చెముడులంక పార్టీ కార్యాలయంలో ఆయన శుక్రవారం మాట్లాడారు టిడిపి ప్రభుత్వ హయాంలో అసలైన అర్హులకు సంక్షేమ పథకాలు అందజేయకుండా జన్మభూమి కమిటీల ద్వారా వారి కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందిస్తూ ఎన్నికల్లో ప్రజల ఆదరణ కోల్పోయారని దుయ్యబట్టారు. వైసిపి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందిస్తోందన్నారు. కార్యక్రమంలో వైసిపి నేతలు దొండపాటి చంటి, దొండపాటి శ్రీను, మోటూరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కులాల్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు విరమించుకోవాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఇటీవల కొన్ని సామాజిక వర్గాల నాయకులు కులాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆ ఆలోచన విరమించుకోవాలని అంబేద్కర్ జిల్లా సాధన సమితి చైర్మన్ డిబి.లోక్ హితవు పలికారు. ఎన్.కొత్తపల్లిలో శుక్రవారం మాల మహానాడు మండల కన్వీనర్ కొంకి వెంకట బాబ్జి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లోక్ ను దళిత నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో పండు రాజేష్, నేరేడుమిల్లి సత్తిబాబు,కొంకి భగవాన్ దాసు, బాలకష్ణ,గోసంగి శ్రీనివాసరావు, వజ్రపు రాంబాబు, సాధనాల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘం - మండపేట

టెండరు నోటీసు ఆర్.ఓ.సి.నెం. 58/2022-ఇ1 తేది.16-12-2022

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండరు నోటీసు & షార్ట్ టెండర్ నోటీసు

మండపేట పురపాలక సంఘ ఇంజనీరింగ్ విభాగమునకు సంబంధించి 18 పనులకుగాను GGMP స్కీము, మున్సిపల్ సాధారణ నిధులు, 14వ ఆర్థిక సంఘ నిధులు మరియు 15వ ఆర్థిక సంఘ నిధులతో రూ.139.74 లక్షలు అంచనా వ్యయంతో ఇ-ప్రొక్యూర్ మెంట్ ద్వారా టెండరు మండపేట పురపాలక సంఘ కమీషనరు వారిచే ఆన్-లైన్ ద్వారా కోరబడుచున్నవి.

1) షెడ్యూల్ డౌన్ లోడింగ్ ప్రారంభ తేది : ది.16-12-2022
సమయం : సాయంత్రం గం॥5:00ల నుండి
2) 15 పనులకుగాను షెడ్యూల్ డౌన్‌లోడింగ్ ముగింపు తేది : ది.23-12-2022
సమయం : సాయంత్రం గం॥4:00ల వరకు
3) 3 పనులకుగాను షెడ్యూల్ డౌన్‌లోడింగ్ ముగింపు తేది : ది.30-12-2022
సమయం : సాయంత్రం గం॥4:00ల వరకు
4) మిగిలిన వివరాల కొరకు www.tender.apeprocurement.gov.in నందు చూడగలరు.

సం/- **శ్రీ టి.రామ్ కుమార్**
కమీషనర్, మండపేట పురపాలక సంఘం

దస్తావేజులు పోయినది

తూ॥గో॥ జిల్లా, కొవ్వూరు పట్టణం, ఇందిరమ్మ కాలనీకి చెందిన పారోజు శామ్యూల్ కుమార్డు అయిన పారోజు జయరాజు అను నాకు కొవ్వూరు మండలం, తోగుమ్మి గ్రామంలో డోర్.నెం. 3-110తో కొవ్వూరు సబ్-రిజిస్ట్రార్ లో 4488/2014 నెంబరుతో రిజిస్టర్ చేయబడిన ఇంటి స్థలము కలదు. మరియు ఈ ఆస్తికి సంభందించిన కొవ్వూరు సబ్‌రిజస్ట్రార్ కార్యాలయంలో 1451/2003 నెంబరుతో రిజిస్టర్ చేయబడిన లింక్ డాక్యుమెంట్ కలవు. ది.12-12-2022వ తేదీన సదరు రెండు ఒరిజినల్ డాక్యుమెంటులు తీసుకొని నేను జిరాక్స్ కాపీలు కొరకు నా ఇంటివద్ద నుండి మోటార్ బైక్ పై మెయిన్ బజార్‌లో గల జిరాక్స్ సెంటర్‌కు వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఈ దస్తావేజులు దొరికిన వారు క్రింది చిరునామాకు పంపగలరు.

పారోజు జయరాజు
తండ్రి: శామ్యూల్,
ప్లాట్ నెం.107,F.F. ఇందిరమ్మ కాలనీ,
కొవ్వూరు. సెల్: 96664 64776